
నగరంలోని 22వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


42వ డివిజన్‌లో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


42వ డివిజన్‌లో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ మహిళా నాయకులు

# ఉప్పొంగిన అభిమానం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతుగా పార్టీ శ్రేణుల ప్రచారం
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ ఓటు అభ్యర్థన

కార్పొరేషన్, నవంబర్ 15: కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతుగా పార్టీ శ్రేణులు ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో నగరంలోని 60 డివిజన్లలో కార్పొరేటర్లు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు, నాయకులు ఇంటింటికీ వెళ్లి పదేళ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థిస్తున్నారు. ముఖ్యంగా మహిళలకు రూ.400కే గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మి కింద రూ.3 వేలు, తదితర పథకాలను ప్రజలకు వివరించి ఓటు వేయాలని కోరుతున్నారు. కాగా, 42, 22, 50, 33, 37వ డివిజన్లతో పాటు శివాజీనగర్‌లో నాయకులు, కార్యకర్తలు బుధవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు గంట శ్రీనివాస్, శ్రీకాంత్, నరేందర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యానగర్, నవంబర్ 15: బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతుగా 18వ డివిజన్‌లో కార్పొరేటర్ సుదగోని మాధవీకృష్ణాగౌడ్ ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ అందిస్తున్న సంక్షేమ పథకాలు, మంత్రి గంగుల కమలాకర్ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించారు. బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**_కొత్తపల్లి పట్టణంలో.._**

కొత్తపల్లి, నవంబర్ 15: పట్టణంలోని 10, 11వ వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతుగా మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, కౌన్సిలర్లు గండు రాంబాబు, చింతల సత్యనారాయణరెడ్డి, నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు చిప్ప ఆంజనేయులు, సత్యనారాయణ, కరికాల విజయ్, అంకాల సదానందం, కార్యకర్తలు పాల్గొన్నారు.

**_కరీంనగర్ రూరల్ మండలంలో.._**

కరీంనగర్ రూరల్, నవంబర్ 15: చెర్లభూత్కూర్‌లో జీకే యూత్ గౌరవాధ్యక్షుడు గంగుల ప్రదీప్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గంగుల ప్రదీప్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌ను నాలుగోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దబ్బెట రమణారెడ్డి, ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు కూర శ్యాంసుందర్ రెడ్డి, తాహెర్ కొండాపూర్ అధ్యక్షుడు చింతల లక్ష్మణ్, పంది సంపత్, ప్రణయ్, అజయ్‌గౌడ్, ఆంజనేయులు, తప్పట్ల నరేశ్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు. నగరంలోని తీగలగుట్టపల్లిలో దాసరి సాగర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి దాసరి సాగర్, అధ్యక్షుడు దాసరి వినోద్, బూత్ కమిటీ కన్వీనర్, కో కన్వీనర్లు చెల్లోజు రాజు, ఆగుళ్ల రవి, అల్లిబిల్లి నగేశ్, ఎన్నం లక్ష్మణ్, నీరుకుల్ల అనిల్‌కుమార్, శ్రీహరి, ఐలయ్య, వడ్లకొండ వినయ్, అరుణ్‌కుమార్, సాయి, సంతోష్, రాజ్‌గోపాల్, యాదగిరి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే, మండలంలోని ఎలబోతారం, మొగ్దుంపూర్, నగునూర్, జూబ్లీనగర్, చెర్లభూత్కూర్, చేగుర్తి, దుర్శేడ్, నల్లగుంటపల్లి, దుబ్బపల్లి, చామనపల్లి, బహ్దూర్‌ఖాన్‌పేట గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. ఎలబోతారంలో నాయకులు చల్ల లింగారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, గౌతంరెడ్డి, సంజీవరెడ్డి, బుచ్చల కొమురయ్య, లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, దుర్శేడ్ గ్రామాధ్యక్షుడు శ్రీరామోజు తిరుపతి, నాయకులు సుంకిశాల సంపత్‌రావు, తోట తిరుపతి, రాజ్‌కమల్, కుమార్, గొల్లి సంతోష్, మహేశ్, చామనపల్లిలో ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, బొగొండ ఐలయ్య, చలమయ్య, మల్లేశం, నర్సింగ్, రాజయ్య, శ్రీనివాస్, చెర్లభూత్కూర్‌లో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు కూర శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచ్ దబ్బెట రమణారెడ్డి, ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, ఆకుల కిరణ్, అజయ్, పుదరి మహేశ్, గాజుల హరికృష్ణ, పొలగాని గట్టయ్య, కరుణాకర్, విష్ణు, శ్రీనివాస్, సాయికృష్ణ, పుట్ట రాజు, మహేశ్, బోగ రాజ్‌కుమార్, తాడిచెర్ల రాజు, నేరెళ్ల మహేశ్, చేగుర్తిలో చామనపల్లి అరుణ, రాజయ్య, గాండ్ల కొమురయ్య, ఆంజయ్య, సంపత్, జూబ్లీనగర్‌లో రుద్ర రాము, మునీరెడ్డి, వెంకటేశ్వర్లు, చంద్రయ్య, బహ్దూర్‌ఖాన్ పేటలో సర్పంచ్ తప్పట్ల భూమయ్య, రమేశ్, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, దుబ్బపల్లిలో రమేశ్, రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


కరీంనగర్‌రూరల్: చెర్లభూత్కూర్ లో ప్రచారం చేస్తున్న జీకే యూత్ గౌరవాధ్యక్షుడు గంగుల ప్రదీప్, సర్పంచ్ రమణారెడ్డి, ఎంపీటీసీ తిరుపతి గౌడ్, నాయకుడు శ్యాంసుందర్ రెడ్డి తదితరులు


నగరంలోని 18వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మాధవీకృష్ణాగౌడ్


కొత్తపల్లి: ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, నాయకులు


కరీంనగర్‌రూరల్: తీగలగుట్టపల్లిలో..


కరీంనగర్‌రూరల్: ఎలబోతారంలో..

## కేంద్ర బలగాల ఫ్లాగ్ మార్చ్

రాంనగర్, నవంబర్ 15: కొత్తపల్లిలో బుధవారం ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ కరుణాకర్ మాట్లాడుతూ, సుమారు 70 మంది పోలీసులతో కొత్తపల్లిలో 3 కిలోమీటర్ల మేర ఈ కవాతు నిర్వహించామన్నారు. ఈ కవాతులో కేంద్ర సాయుధ బలగాలతో పాటు జిల్లా పోలీసులు, స్థానిక పోలీస్ అధికారులు, స్పెషల్ యాక్షన్ టీమ్స్ పాల్గొన్నాయన్నారు. భద్రత ఏర్పాట్లలో భాగంగా కేంద్ర సాయుధ బలగాలను జిల్లాకు కేటాయించారన్నారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు కేంద్ర సాయుధ బలగాలు జిల్లా అధికారులతో కలిసి పని చేస్తాయన్నారు. ప్రజల్లో ఎన్నికల నియమావళి, ఉల్లంఘనపై అవగాహన, డయల్ 100, టోల్ ఫ్రీ నంబర్ 1950, సీ-విజిల్ యాప్‌పై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు ప్రదీప్, రవీందర్, ఎస్ఐలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.


ఫ్లాగ్ మార్చ్‌ను ప్రారంభిస్తున్న ఏసీపీ కరుణాకర్‌రావు

## వయోవృద్ధులకు ఇంటి వద్దే ఓటు వేసే సదుపాయం

కలెక్టరేట్, నవంబర్ 15: వయోవృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుంచి ఓటు వేసే సదుపాయం కల్పిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో పోలింగ్ రోజున దివ్యాంగులు, వయోవృద్ధులకు కల్పించాల్సిన సౌకర్యాలపై బుధవారం ఆమె బీఎల్‌వోలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎనభై ఏళ్లు పైబడిన వయోవృద్ధులకు, 40 శాతం కన్నా ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకునేలా ఓట్ ఫ్రం హోమ్ సదుపాయం కల్పించినట్లు వెల్లడించారు. బీఎల్‌వోల ద్వారా 12డీ ఫాంలు నోడల్ అధికారులు నియోజకవర్గం వారీగా స్వీకరించేందుకు నియమించినట్లు వెల్లడించారు. ఇతర వృద్ధులు, దివ్యాంగుల ఓటింగ్ కోసం ఉచిత రవాణ సౌకర్యం కల్పించడంతో పాటు పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక సదుపాయాలు కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఓటింగ్‌లో దివ్యాంగులు, వయోవృద్ధులు పాల్గొని అందరికీ ఆదర్శంగా నిలిచి ఓటింగ్ శాతం పెంచడంలో సహాయ, సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. దివ్యాంగులను పోలింగ్ రోజున సదరం సర్టిఫికెట్ అడగకూడదని ఎన్నికల సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డీడబ్ల్యూవో సరస్వతి, అడిషనల్ డీఆర్డీవో సంధ్యారాణి, సీనియర్ సిటిజన్ల సంఘం అధ్యక్షుడు సముద్రాల జనార్దన్‌రావు, పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు మోసం అంజయ్య, రెడ్‌క్రాస్ సొసైటీ బాధ్యుడు పెండ్యాల కేశవరెడ్డి, తెలంగాణ పీడబ్ల్యూడీ అధ్యక్షుడు రాజిరెడ్డి, బీఎల్‌వోలు, వృద్ధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, వయోవృద్ధులు, ఇతర అధికారులు